# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023
KHAMMAM




వైరాలో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ నామా, ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్



## నేడు ఖమ్మం జిల్లాకు
# జననేత కేసీఆర్

- వైరా, మధిర నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నెల రోజుల వ్యవధిలోనే ఉమ్మడి జిల్లాకు ఐదోసారి అధినేత
- సభకు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న ప్రజలు



మధిరలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు

ఖమ్మం జిల్లాకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం రానున్నారు. వైరా, మధిర ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మధిరలోని ఆత్కూరు క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సభలో బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు విజయాన్ని కాంక్షిస్తూ ప్రసంగిస్తారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా వైరాకు చేరుకొని అక్కడి సభలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపును కోరుతూ ప్రసంగిస్తారు. సభ ఏర్పాట్లను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల్ కమల్‌రాజు, వైరా అభ్యర్థి మదన్‌లాల్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు పరిశీలించారు. ప్రజా ఆశీర్వాద సభలకు తరలివచ్చేందుకు ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఎనిమిది నియోజకవర్గాల్లో జరిగిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభలు సక్సెస్ కావడంతో కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ఉన్నారు.

– ఖమ్మం, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

12వ పేజీలో

## కాంగ్రెస్ నేతల తీరుపై రైతుల ఆగ్రహం





- 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్‌కే మా మద్దతు
- మూడు గంటల విద్యుత్‌తో మూడు రోజులైనా మడి తడవదు
- పెద్ద మోటర్లతో రైతులపై రూ.లక్షకుపైగా ఆర్థిక భారం
- రైతు వ్యతిరేకి కాంగ్రెస్ అంటున్న కర్షకులు

మధ్య పేజీలో..

# 3 గంటలొద్దు 10 హెచ్‌పీ వద్దు

ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూసింది. ఉచిత కరెంటని చెప్పి రైతులను ముప్పు తిప్పలు పెట్టింది. రోజంతా పడిగాపుల పాలు చేసింది.. కరెంట్ షాక్‌లు, పాము కాట్లతో రైతులు ప్రాణాలు వదిలేలా చేసింది.. ఒక్కరోజైనా ఏకధాటిన ఏడు గంటల కరెంట్ సరఫరా కాలేదంటే అందులో అతిశయోక్తి ఏమీ లేదు. సాగునీరు అందకపోవడంతో డీజిల్ మోటర్లను ఆశ్రయించి కొందరు రైతులు అప్పుల పాలయ్యారు. అట్ల రైతులను గోస పెట్టిన కాంగ్రెసోళ్లు ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నరు.. మొసలి కన్నీరు కారుస్తున్నరు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, పంటలకు 24 గంటలకు ఉచిత కరెంట్ వంటి మంచి పథకాలు ఇస్తున్న బీఆర్ఎస్‌పై నోరు పారేసుకుంటున్నరు. అంతేనా.. 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకుంటే పంటలకు కేవలం మూడు గంటల కరెంట్ ఇస్తే చాలునని జ్ఞానం లేకుండా ప్రకటిస్తున్నరు. ఈ పరిణామాలపై రైతులు, విశ్రాంత రెవెన్యూ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గోరి కడుతమని స్పష్టం చేస్తున్నరు.

- ఖమ్మం, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ధరణి పోర్టల్‌తోనే సజావుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- పైసా ఖర్చు లేకుండా రైతులకు అందుతున్న పట్టాదారు పాస్ పుస్తకాలు
- ధరణిని రద్దు చేయడమంటే రైతును దగా చేయడమే..
- కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుతామంటున్న రైతులు

# ధరణికి జై భూమాతకు నై

## ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న జిల్లా రైతాంగం




భూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఎక్కే మెట్టు.. దిగే మెట్టు అన్నట్లుండె.. రైతులు, భూ యజమానులు ఉసూరుమంటూ తహసీల్ కార్యాలయం చుట్టూ తిరగాలె. బంట్రోతు నుంచి పెద్ద సారు వరకు అందరి చేయీ తడపాలె. అయినా.. పని అవుతుందనే నమ్మకం లేదు. అనుభవదారు ఒకరుంటరు. పట్టాదారు మరొకరుంటరు. పట్టా ఒకరి పేరుపై మరొకరికి పేరు మారేది. ఆ విషయం భూయజమానికి మాత్రం తెలిసేది కాదు. తీరా.. తెలిసిన తర్వాత గొడవల పరంపర సాగేది. కొన్ని వివాదాలు వారసత్వంగా తరాలను ప్రభావితం చేసేవి. ఒక్క భూసమస్య రెండు కుటుంబాలను ఛిద్రం చేసేది. కాంగ్రెస్ పాలనలో అమలైన ఈ పట్వారీ విధానంలో అవినీతి కోరలు చాచేది. రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించి, అధికారులను లంచావతారులుగా మార్చిన కాంగ్రెస్ ఇప్పుడు తేనెపూసిన మాటలను ప్రయోగిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతతో అమలు చేస్తున్న 'ధరణి'పై విషం కక్కుతున్నది. రైతు ధీమాగా, దర్జాగా ఉండి వ్యవసాయం చేసుకుంటుంటే 'భూమాత' అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నది. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. ధరణితోనే తమ భూములు భద్రంగా ఉంటాయని ముక్తకంఠంతో ప్రకటిస్తున్నరు.

–ఖమ్మం, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీలో..